రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## హిందువులు సంఘటితం కావాలి

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** హిందువులు సంఘటితం కావాలని భజరంగ్‌దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను అరికట్టాలని శనివారం షాబాద్‌లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పొరుగున ఉన్న బంగ్లాదేశ్ దుస్థితి చూస్తుంటే భారత్ భవిష్యత్ కనిపిస్తోందన్నారు. భారత్‌లో పెరుగుతున్న ముస్లిం జనాభా, బంగ్లాదేశ్ సంకేతాలను మనముందు ఉంచుతుందని ఇక్కడి రాజకీయ అవసరాల నిమిత్తం ఓటు బ్యాంకు రాజకీయాలను కాపాడుకునే క్రమంలో నేతలంతా మైనార్టీలైన ముస్లింలకు మద్దతు తెలుపుతున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలపై, హిందువులకు రక్షణ లేకుండా పోయిందని, వారిని కాపాడటంతో అక్కడి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయాదవ్, నాయకులు పీసరి సతీష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాము, కిరణ్, మాణయ్య, జంగయ్య, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, యాదగిరి, సత్యనారాయణ, సురేష్, రాహు ల్‌గుప్తా, చంద్రయ్య, రవి,ఓంప్రకాష్, జనార్దన్, హరీష్, మహేష్, రఘు, ఉపేందర్‌రెడ్డి, శ్రీను, రఘు, మహేందర్, హిందూ ఐక్యవేదిక నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాసిరకం పనులపై కడా ప్రత్యేకాధికారికి ఫిర్యాదు

**కొడంగల్,అగష్టు 17ప్రభాతవార్త** ఇళ్ళు లేని నిరుపేదల కోసం నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇళ్ళ నిర్మా ణంలో నాసిరకం పనులు చేపడుతున్నారని కాంగ్రేస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, నాయకులు దస్తప్ప, అశోక్, అంజిలు ఆరోపించారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్825లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం పనుల్లో నాసిరకం పనులు,అవకతవకల పై శనివారం వారు పరిశీలించారు.నాసిరకం పనులు చేపట్టోద్దని పనులను నిలిపి వేసి కడా ప్రత్యేకా ధికారి వెంకట్‌రెడ్డికి వారు ఫిరా ్యదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు సాయిలు,శివ,నితిన్, విజయ్, రమేష్‌బాబు, మల ్లప్ప,గోపాల్ తదితరులున్నారు.



డబుల్‌బెడ్ రూం ఇళ్ళ నిర్మాణాలను పరిశీలిస్తున్న కాంగ్రేస్ నాయకులు

## పోడు భూముల పరిరక్షణకు కృషి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** పోడు భూముల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పోడు భూముల సమస్యలపై రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం మైల్వార్, ఇస్మాయిల్‌పూర్, నీళ్లపల్లి గ్రామాలలో కర్ణాటక సరిహద్దు ప్రాంతాల సమస్యను ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. ఈ విషయంపై మంత్రులు స్పందించి సమస్యపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో పాటు వీడియో కాన్ఫరెన్స్ నుండే సంబంధిత అధికారులను సమస్య పరిష్కరిచాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో ఆరుగురు ఉద్యోగుల నియామకం



విధుల్లో చేరిన కార్మికులు

**వార్తకు స్పందన**

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదన్న చందంలా మృతి చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల పరిస్తితి మారిందంటూ వార్తా పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు, పాలకులు స్పందించారు. తాండూరు మున్సిపాల్టీలో బాధిత కుటుంబాలకు సంబందించి ఆరుగురు ఉద్యోగులను నియమించారు. మున్సి పాల్టీలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని గత మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే ఆదేశించినా పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహారిం చింది. కౌన్సిల్ అమోదించినా వారికి మోక్షం లబించలేదు. అయితే, వార్త పత్రికలో ఎమ్మెల్యే ఆదేశాలు పాటించని బల్ది యా అంటూ వచ్చిన కథనానికి అధికారులు, పాలకవర్గం స్పం దించింది. ఆరుగురికి ఉద్యోగం కల్పించింది. దీంతో ఆ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజలు ఆరోగ్య పట్ల జాగ్రత్తగా ఉండాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ప్రజలు ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రజలేవరికైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడి,ప్రజలు ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పొందడంలో ఏవైనా సమస్యలు ఎదుర్కొన్నట్లైతే ఈ క్రింద తెలిపిన వాట్సాప్ నెంబర్‌కు 7780478817కు మెసేజ్ ద్వారా సమాచారం అందించగలరని కోరారు.ఈ నెంబర్‌కు సమాచారం అందిన వెంటనే మీ సమస్య పరిష్కరించడం కొరకు మా బృందం మీకు అందుబాటులో ఉండి సహాయపడుతుందని జిల్లా ప్రజలకు కలెక్టర్ తెలియజేశారు.

## నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

### మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి బి.కేశురామ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి బి.కేశురామ్ తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో గల ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘాల నాయకులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారి బి.కేశురామ్ కోరారు.

## ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తాం

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**చౌడాపూర్ ఆగస్టు17,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కళ్యాణలక్ష్మి, షాదీముబారాక్ పథకం ద్వారా ఆడపడుచులకు అండగా ఉంటూ మహిళా సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజాసంక్షేమ పాలన అందిస్తామని తెలిపారు.చౌడపూర్ మండలంలో ఎంపిడివో ,పోలీస్ స్టేషన్,కెజిబివి తదితర కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పరిగి నియోజకవర్గంలో నేవీ రాడార్ సంస్థ ద్వారా ఉద్యోగాలు వసానతయని ,పరిగి ప్రాంతానికి రైల్వే లైన్ తీసుకోస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,తహసీల్దార్ ప్రభులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వెంకటయ్య గౌడ్,దామోదర్ రెడ్డి,నాయకులు భరత్,పెంటయ్య,ఉమాపతి రెడ్డి,రాము ,రవి,పలువురు నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



# కోల్‌కత్తా ఘటనపై వెల్లువెత్తిన నిరసనలు




షాద్‌నగర్‌లో నిరసన చేస్తున్న జూనియర్ డాక్లర్‌లు

**వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి**

**రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో వైద్యులు, ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీలు**

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనలో దోషులను ఉరితీయాల్సిందే అంటూ పలువురు వైద్యులు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. వైద్యురాలిపై అత్యాచారం ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు తాండూరులో 24గంటల వైద్య సేవలు బంద్ నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లో మానవహారం నిర్వహించి నిందితుల్ని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో ధర్నా చేపట్టారు. నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. వైద్యుల నిరసనకు తాండూరు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. వైద్యులకు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైద్యురాలిపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సిం లు, నాయకులు పటేల్ కిరణ్‌కుమార్, బంటు వేణుగోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశంకర్, ఐఎంఎ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాలి మల్లికార్జున్, డాక్టర్ సంతోష్, ప్రదీప్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న మేడ్చల్ బిజెపి మహిళా నాయకులు

### వైద్యురాలి చంపిన వారిని ఎన్‌కౌంటర్ చేయండి

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 17,(ప్రభాతవార్త):** కోల్‌కత్తా ఘటనలో వైద్యురాలిని అత్యంత వాసవికంగ చంపిన నరరూప హంతకులను వంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్ చేయాలని వైద్య యంత్రాంగం డిమాండ్ చేసింది. ఈ నేపద్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది పెద్ద ఎత్తేన నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వ వైద్య సిబ్బందితో పాటు ఇండియన్ మెడికల్ అసోషియేషన్ వైద్యుల ఆద్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువులు వైద్యులు మాట్లాడుతు ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే తాము రోగుల ప్రాణాలు కాపాడుతమంటు వైద్యులు నినాదించారు. మరోవైపు వైద్యుల పిలుపుకు ఆతీతంగ విద్యార్థి సంఘాలు, ఎస్‌ఎఫ్‌ఐ తదితర సంఘాల నాయకులు సహితం ఆందోళన కార్యక్రమాలను హాజరైయారు. వైదనయ విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### నిందితులను శిక్షించాలని ఆర్‌ఎంపిల నిరసన

**చౌడపూర్ ఆగస్టు17,ప్రభాతవార్త :** కొద్ది రోజుల క్రితం కలకత్తా ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని ఆర్‌ఎంపి డాక్టర్లు శనివారం 24 గంటల పాటు వైద సేవలు నిలిపివేస్తూ నిరసన చేపట్టారు.ఆర్‌ఎంపిలు కెవి.నాగరాజు,శేఖర్,షఫీ ఉల్లా, కేశవులు,ఆర్‌ఎంపి వైద్యులు,సిబ్బంది,పాల్గొన్నారు.

### కొడంగల్‌లో వైద్యుల నిరసన ర్యాలీ

**కొడంగల్,ఆగష్టు 17ప్రభాతవార్త** కలకత్తాలో మహిళా డాక్టర్‌పై జరుఇగిన దారుణ సంఘటనకు నిరసనగా కొడంగల్‌లో ప్రభుత్వ,ప్రైవేట్ వైద్యులు,మెడికల్ షాపుల యజమానులు అన్ని వైద్య సేవలను నిలిపివేసి నిరసన ర్యాలీ చేపట్టారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.అనంతరంఅక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్,డాక్టర్ సాకేత్‌లు మాట్లాడుతూ కోలకత్తా ఆసుపత్రిలో వైద్య విద్యార్ధిని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి అతి కిరాతకండా పంచదాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

**మేడ్చల్, ఆగస్టు 17. ప్రభాతవార్త :** కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనకు నిరసగా జిల్లా బిజెపి మహిళా మోర్చా ఆద్వర్యంలో నగరంలోని నెక్లెస్‌రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీలో మేడ్చల్ మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి మహిళా మోర్చ అద్యక్షురాలు లక్ష్మీ గోపాల్, మేడ్చల్ మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, నాయకురాలు శ్రీసుధ, పుష్ప, రాణీ సుధాకర్, సంధ్య, సుగునారెడ్డి పాల్గొన్నారు.



తాండూర్‌లో ధర్నా చేస్తున్న వైద్యులు




కొడంగల్‌లో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

## రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కేంద్ర బృందం



కేంద్ర బృందానికి స్వాగతం పలుకుతున్న అధికారులు

రంగారెడ్డి ప్రతినిధి,హైదరాబాద్,ఆగష్టు17,ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా లో చేపడుతున్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారవ కేంద్ర భూవనరుల విభాగం సెక్రెటరీ మనోజ్ జోషి,జాయింట్ సెక్రెటరీ కునాల్ ,రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధన కమిషనర్ నవీన్ మిట్టల్,కలెక్టర్ శశాంకలతో కలిసి పరిశీలించారు.సబ్ రిజిస్ట్రార్,తహశీల్దార్ కార్యాలయాలకు చేరుకున్న కేంద్ర బృదం అధికారులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో ధరణిలో వ్యవసాయ భూములకు సంబందించి చేపడుతున్న రిజిస్ట్రేషన్ విదానాన్ని శంషాబాద్ సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో వ్యవసాయేతర భూములకు సంబందించి చేపడుతున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని తహథీల్దార్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు.రిజిస్ట్రేషన్ చేపడుతున్న సమయంలో ఏవేన ఇబ్బందులు సమస్యలు తలెత్తినప్పుడు ఏవిధంగా పర్కిరించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చొరవ చూపాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శనివారం గురుకుల పాఠశాలల నిర్వహణ,మౌలిక సదుపాయాల కల్పనపై ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనార్టీ గురుకుల పాఠశాలల సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మంచి సౌకర్యాలు కల్పించాలన్నారు.మొదటి ప్రాధాన్యతగా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని అదేవిధంగా విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.విద్యార్థులకు అనుగుణంగా ఫ్యాన్స్,లైట్లు అమర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.మంజూరు చేసిన నిధులతో విద్యుత్తు ,ప్లంబర్ పనులు చేపట్టడమే కాకుండా టాయిలెట్స్,నల్లాలు ,గోడల పగుళ్లు,ఫ్లోరింగ్‌పై కప్పు నీరు లీకేజీ లాంటి మరమ్మతు పనులను చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా మంచాల ఏర్పాటు,గదుల్లోకి స్వచ్ఛమైన గాలి వచ్చేలా కిటికిలకు, వెంటిలేటర్లకు జాలీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.నిధులు వృధా కాకుండా అవసరమైన మైనర్ పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల భవనాలపైన నీరు నిల్వ ఉండకుండా,పైకప్పుల మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన తెలిపారు.పనులు చేపట్టకముందు, పనులు పూర్తి అయిన తర్వాత తీసిన ఫోటోలను సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియామకం చేసి పనులు పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.మేజర్ పనులు ఏవైనా ఉంటే ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి,మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ,సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా సరసం మోహన్‌రెడ్డి

### ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం

**శామీర్‌పేట, ఆగస్టు 17, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులుగా సరసం మోహన్‌రెడ్డి (మజీద్‌పూర్ మాజీ సర్పంచు) నియమితులై మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. శనివారం శామీర్‌పేట మండల కేంద్రంలో మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి నివాసంలో జరిగిన టీపార్టీ కార్యక్రమంలో పాల్గొని ఆ తరువాత మండల బిఆర్‌ఎస్ అధ్యక్షునిగా నియమితులైన సరసం మోహన్‌రెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు. జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మోహన్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతులమీదుగా నియామకపత్రాన్ని మోహన్‌రెడ్డి అందుకున్నారు. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వంగ భూమిరెడ్డి, మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, బి.నర్సింహ్మారెడ్డి,దాసరి బాబు, చాంద్‌పాష, శేఖర్, రమేశ్, రాములునాయక్, పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రమేశ్ నియామకం

**శామీర్‌పేట, ఆగస్టు 17, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుంకి రమేశ్ (మజీద్‌పూర్) నియమితులయ్యారు. శనివారం శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తుంకి రమేశ్‌ను డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి నియమించారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా మాజీ ఎంపిటిసి సరసం అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మలక్‌పేట్ గ్రామానికి చెందిన చాట్లపల్లి నర్సింగ్‌రావులను నియమించటం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డిల చేతుల మీదుగా వారు నియామకపత్రాలను అందుకున్నారు. శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, గ్రామ మాజీ సర్పంచు ఎల మల్లేశ్, మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తుంకి బిక్షపతి, నాయకులు ఎ.భాస్కర్‌గౌడ్, కోడూరి నర్మద, టి.స్వామి, సిహెచ్ సంతోష్, ఎన్.అర్జున్‌గౌడ్, జి.నర్సింగ్‌రావు, టి.లక్ష్మయ్య, కె.వెంకటేశ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా విగ్రహాల ప్రతిష్ఠామహోత్సవం

### పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి



శ్రీవీరభద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ విచ్చేసి పూజలు చేసిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**శామీర్‌పేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా ఘనంగ జరిగింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విగ్రహాల ప్రతిష్ట జరిగి, పూర్ణాహుతితో విగ్రహ ప్రతిష్టమహోత్సవాలు ముగిశాయి. మూడు రోజుల పాటు ఆలయంలో శ్రీకట్టమైసమ్మ ఆలయ కమిటీ వారి, గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు వేద పండితులు నిర్వహించారు. శనివారం ఉదయం 10.02గంటలకు శ్రీవీరభద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీవీరభద్రస్వామి, శివలింగం, అమ్మవారు, నందీశ్వర, శ్రీగణపతి, శ్రీఆంజనేయస్వామి, నవగ్రహాలు,శ్రీ సీతారామ,లక్ష్మణ, ధ్వజస్థంభ, నాగమూర్తి పలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చరణంలతో ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పూర్తి చేశారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచ్చేసి పాల్గొని పూజలు చేశారు. శ్రీకట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వి.అశోక్, పలువురు పాలక వర్గం వారు స్వాగతం పలికి ఆయనను ఘనంగ సన్మానించారు. దీనిలో జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ డి.మల్లిఖార్జున్, జిల్లా కార్యదర్శి హైమారెడ్డి, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, నాయకులు డి.మైసయ్య, డి.పవన్, బి.శివ,పలువురు నాయకులు ఎంపి వెంట పాల్గొన్నారు. ఆ తరువాత మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ఆలయానికి విచ్చేసి శ్రీవీరభద్రస్వామిని, శివలింగంను, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ వి.అశోక్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, నాయకులు ఎం. మహేందర్‌యాదవ్, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వి.భూమిరెడ్డి, మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుర్క కుమార్‌యా దవ్,డి.భాస్కర్, ఆయనతో పాటు మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, దాసరి బాబు, యూత్ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, జి.విష్ణు, చాంద్ పాష, పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు. ఆ తరువాత డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి శ్రీస్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ విచ్చేసి వారిని దర్శించుకుని పూజలు చేశారు. వారిని కమిటీ చైర్మన్ వి.అశోక్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్ సన్మానించారు. నాయకులు ఎం.మహేం దర్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మైసయ్య, ఎం.అంజనేయులు, నర్సింహ్మారెడ్డి, రవి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎంపడిఓ ప్రవీణ్‌కుమార్

## మండలంలో పర్యటించిన ఎంపిడీఓ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపడీఓ ప్రవీణ్‌కుమార్ శనివారం పర్యటించారు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో పర్యటించిన ఎంపిడీఓ ఉపాధి హామీ నర్సరీ, పల్లె ప్రకృతివనం, అవిన్యూ ప్లాంటేషన్‌తో పాటు గ్రామంలో చేపట్టిన తదితర పనులను ఆయన పరిశీలించారు. అలాగె పచ్చంపేట గ్రామంలో అమ్మ ఆధర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న పరమత్తు పనులను పరిశీలించారు. అలాగె అంగన్‌వాడి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వం ద్వార అమలు అవుతన్న ఆదేశాల మేరకు ప్రతి ఒక్క అధికారి పనులు చేయాలని సూచించారు. విధి నిర్వహనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితి కార్యదర్శులతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న నయకులు

**మర్పల్లి అగస్టు 17 ప్రభాతవార్త :** ఇచ్చిన మాటను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎన్నికల ముందు కుదుగుంట, రాంపూర్ గ్రామాలను పంచాయతీలుగా మారుస్తామని స్పీకర్ గడం ప్రసాద్‌కుమార్ ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీలుగా ఏర్పడ్డాయని మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు సుభాష్‌యాదవ్, రామేశ్వర్, రాములుయాదవ్,కలీమొద్దీన్, అన్నారు. రెండు గ్రామాలను పంచాయతీలుగా మార్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు. మర్పల్లి నుండి కోట్‌పల్లి వరకు 48కోట్లతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ రోడ్డు మంజూరి చేశాని నాయకులంత కలసి కట్టుగా పని చేసి మంలాన్ని అభికృద్ధి చేసి ఆదర్ష మండలంగా చేయాలని అన్నరు.నూతన పంచాయతీల్లో వచ్చె ఎన్నికల్లో ఏకగ్రీవగా ఎన్నుకొని గ్రామాలను అభి వృద్ధి చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు సురేష్, దివాకర్ పస్సి, నర్సింలు, సంజీవరెడ్డి, మదుకర్‌రెడ్డి చెంద్రన్న గణేష్ మలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలి

### జిల్లా ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ



నందిగామలో మాట్లాడుతున్న కొమ్ము కృష్ణ

**నందిగామ, ఆగస్టు 17, ప్రభాతవార్త** కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన గుర్తింపు నిచ్చిందని విద్యావంతుల మేధావికి మంత్రి పదవి కూడా ఇచ్చి గౌరవించాలని జిల్లా ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన యోధుడికి ఎమ్మెల్యే పదవి ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఎండి గన్ని జల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ గళ్ల నరసింహ పాల్గొన్నారు.

## రైతు కష్ట తెలిసిన నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చినమాటకు కట్టుబడి రెండు లక్షల రుణమాఫీ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిందని పోమాలపల్లి తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుమగళ్ల రమేష్ అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు పోమల్‌పల్లి గ్రామంలో రైతులు ఆనందోత్సవాల మధ్య సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్య రాజు రమేష్ కత్తిపత్తి రెడ్డి తిరుమలయ్య యాదయ్య ఎల్లయ్య చంద్రయ్య చెన్నకేశవులు అనిల్ మల్లయ్య మరియు గ్రామానికిచెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడుపై హత్యాయత్నం చేసేందుకు యత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### మధవరెడ్డి, మారుతీకిరణ్ బూనేటి

**పూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వికారా బాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి, పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మారుతీకిరణ్ బూనేటి డిమాండ్ చేశారు.శనివారం పూడూరు మండలం పరిదిలోని మన్నెగూడలో పార్టీ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం పరిధి లోగల ఎన్కెపల్లి గ్రామంలోని 99 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమిని మాజీ సైనికోద్యోగుల పేరుపై నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి కొందరు వ్యక్తులు కబ్జాలకు పాల్పడి ఇతరులకు విక్రిస్తున్నారని ఇటీవల స్థానిక తహశీల్దారు కార్యాలయంలో,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేసిన పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్‌పై కక్షకట్టిన సదరు వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున నిన్ను చంపుతామని గన్నుతో బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన బూమూలను ఆక్రమించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడి వెంబడించిన కద్మూరు ఆనందంపై చర్య తాసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,ఉగ్ర నర్సింహ్మ,జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,కార్యవర్గ సభ్యులు జాజుల అనీల్,వెంకటయ్య,నాయకులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గోన్న ప్రజలు

## ఆకుకూరలతో సంపూర్ణ ఆరోగ్యం

**బొంరాస్‌పేట్,ఆగస్టు17,ప్రభాతవార్త :** వాసన్ సంస్థ ప్రోగ్రామ్ ఆఫీసర్ అధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాగిరెడ్డిపల్లిలో ఆహారం- ఆరోగ్యం-ఆకుకూరలు కార్యక్రమంను నిర్వహించారు. ఆకుకూరల యొక్క ప్రముఖ్యత, ఆహారంలో వాటిని ఎలా భాగం చేసుకోగలం అనే అంశాలను ప్రజలకు వివరించారు.మారుతున్న కాలంతోపాటు మన ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని దీని ద్వార పోషకహరలోపంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. మనం ప్రతిరోజు తీసుకునే ఆహరంలో పోషకాహర విలువల గురించి తెలు సుకోని వాటిని ఆహారంలో భాగం చేసుకోగలిగితే అనేక ఆరోగ్యసమస్యలను తక్కువ ఖర్చుతో బాగుచేసు కోవడం తోపాటు, ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. అంతరించిపోతున్న విషయాలను మళ్ళీ గుర్తుచేసుకోవాలనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.40రకాల ఆకుకూరలతో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు, రైతులు,ఉపాధ్యాయులు, గ్రామప్రజలు పాల్గోన్నారు.ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నందుకు వాసన్ సంస్థకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం సాయిలు, హెల్త్ఎద్యు కేటర్ రాజేశ్వరీ, టీచర్ జగదీశ్వరీ, భాగ్యలక్ష్మి, సత్యవతి,మాజీ సర్పంచ్ హన్మంతు, మండల క్లస్టర్ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి జయశ్రీరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు గుంతలుపూడిచిన నాయకులకు దన్యవాదాలు



**తలకొండపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాంపూర్ టు చంద్రధన రోడ్డు గుంతలు పడడంతో మట్టి పోస్తున్న మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య యెన్న శ్రావణ్ కుమార్‌రెడ్డి అదేవిధంగా గత సంవత్సర కాలంగా కల్వకుర్తి టు తలకొండపల్లి బస్సు మరియు ఆమనగల్లు టు మిడ్జిల్ బస్సు రోడ్డు బాగాలేక రావడంలేదని అంటున్నారు. అందుకోసం సమస్యను దృష్టిలో పెట్టుకుని రోడ్డు మరమ్మత్తులు తమ వంతుగా కృషి చేస్తున్న మాజీ ఎంపి టిసి తిక్కల వెంకటయ్యకు మాజీ వార్డు మెంబర్ తిక్కల కృష్ణయ్యకు యెన్న శ్రావణ్‌కుమార్‌రెడ్డికి రాంపూర్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఉప్పల సాయం రంగారెడ్డి జిల్లా తలకొంపల్లి మండల కేంద్రానికి చెందిన కాషామోని సత్యనారాయణ కు మార్తె పెళ్లి కోసం 10,000వేల ఆర్థిక సాయం , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 10,000 వేల రూపాలయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమలో మెకానిక్ వెంకటేష్ యాదవ్ బుచ్చిబాబు భాస్కర్ పల్గొన్నారు.

## ఘనంగా రక్షబంధన్




**తలకొండపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ తలకొండపల్లి శాఖ అధ్వర యంలో రాఖీ (రక్షబంధన్) ఉత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ప్రభుత్వ కార్యాల యాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాసేవా ప్రముఖ్ జినుకుంట్ల భాస్కర్ కడ్తాల్ ఖం డ కార్యవహా నూకం శివ, ధర్మజాగారణ పూర్తి సమయం కార్యకర్త ఈసరి శ్రీకాంత్ ఖండ బౌదక్ ప్రముఖ్ కాకి వినోద్ వ్యవస్థ ప్రముఖ చెన్నంచెట్టి పవన్ ప్రచార ప్రముఖ్ దొరబాబు శ్రీకాంత్ ఎంగి రాజు ఇస్లావత్ వెంకటేష్ దుగ్గపురం రవి సాయిరాం వాటం శ్రీశైలం రాఘవ్ శ్రీధర్ అచల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల విజయ డైయిరిలో ఏమి జరగడం లేదు : చైర్మెన్

**మాడ్గుల,ఆగష్టు17,ప్రభాతవార్త:** మాడ్గుల డైయిరిలో ఏమి జరుగుతుంది అని వార్త దినపత్రిలో వచ్చి కథనానికి విజయ డైయిరి చైర్మెన్ బొజ్జ సాయిరెడ్డి ఒక ప్రకటనలో శనివారం స్పందించారు.ప్రభుత్వ డైయిరిలో కల్తీ పాలకు తయారికి ఆస్కరమే ఉండదన్నారు.శుక్రవారం విజయ డైయిరిలో ఎస్ఓటి,విజిలెన్స్ తనిఖీ పూర్తి అవాస్తం అన్నారు.నాణ్యమైన పాల ఉత్పత్తి ద్వారా మాడ్గుల విజయ డైయిరి రాష్ట్ర స్థాయిలో పేరుగాం చిందన్నారు.గత రెండు నెలల కాలంలో పాల సేకరణలో నాణ్యత ప్రమాణాలను పెంచడం జరిగిందన్నారు.

## ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన జాయింట్ డైరక్టర్

**శామీర్‌పేట, ఆగస్టు 17, ప్రభాతవార్త** శామీర్‌పేట ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ జాయింట్ డైరక్టర్ డాక్టర్ రాజేశం సందర్శించారు. శనివారం శామీర్‌పేట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. టిబి, ఎన్‌సిడి వాటిపై సలహాలు, సూచనలు చేశారు. టిబి, ఎన్‌సిడి ప్రగతి ఎలా ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దీనిలో పిఒ టిబి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

### అలియాబాద్ పల్లె దావాఖానా వద్ద ధర్నా

అలియాబాద్ పల్లె దావాఖానా వద్ద వైద్యులు, సిబ్బంది ధర్నా చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ పల్లె దావాఖాన వద్ద కలకత్తాలో మెడికల్ ఆసుప్రతిలో జరిగిన సంఘటనను ఖండిస్తూ వైద్యులు, సిబ్బంది ధర్నా చేశారు. కలకత్తాలో జరిగిన సంఘటనపై న్యాయం చేయాలని వారు నినాదాలు చేశారు. అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, తుర్కపల్లి డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు ధర్నాలో పాల్గొన్నారు. మహిళా వైద్యులకు, సిబ్బందికి రక్షణ భద్రత లేకుంటే విధులు నిర్వహించేది ఎలా అని ఇలాంటి సంఘటనలు ఎక్కడ కూడ జరగవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, డాక్టర్ మెరీహెలీనా, డాక్టర్ సృజన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారతీయులపై దాడులు హేయమైన చర్య

### హిందువులపై దాడులు వెంటనే ఆపాలి : ప్రహ్లాదరావు, భీమ్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సేవ్ బంగ్లదేశ్ హిందూస్ అనే నినాదంతో కుల్కచర్ల మండల కేంద్రంలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున తరలి వచ్చిన హిందువులు మండల కే ంద్రంఒని గ్రామ పంచాయతీ హనుమాన్ దేవాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పలు వీధులగుండా కొనసాగుతూ పెద్దగేట్ వివేకానంద చౌరస్తా వరకు చేరుకుని రోడ్డు మీద భైఠాయించారు. ఈ సందర్భంగా బిజెపి రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హైనార్టీలు అయిన హిందువులపై మత మౌఢ్యంతో దాడులు



చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలన్నారు. అమాయక హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు శ్రీధర్ రెడ్డి హరికృష్ణ తిరుపతిరెడ్డి క్రరె భరత్ కుమార్ బాలయ్య గౌడ్ గాదె మహిపాల్‌రెడ్డి సిహెచ్ ఆనందం జోగు వెంకటయ్య గౌడ్ మాలె కృష్ణయ్యగౌడ్ కరణం లక్ష్మి కాంత్‌రావు ఆయా గ్రామాలనుంచి వచ్చిన ఏబివిపి ఆర్ఎస్ఎస్ బజరంగ్‌దళ్ వీహెచ్‌పి సంఘాల ప్రతనిధులు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని విజయవంతం చేయండి



సిఐ నాగరాజును ఆహ్వానం పత్రం అందజేస్తున్న నాయకులు

**మాడ్గుల,ఆగష్టు17,ప్రభాతవార్త:** బహుజన వీరుడు,సామాజిక విప్లవ కారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మాడ్గుల మండల గౌడ సంఘంనాయకులు కొత్త పాం డుగౌడ్, కొప్పుల జగన్‌గౌడ్ గౌని నరసింహ గౌడ్‌లు పిలుపునిచారు. మండలంలోని అవురుపల్లి గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి వద్ద జయంతి వేడుకులు నిర్వహించి మాడ్గుల మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.మాడ్గుల సిఐ నాగరాజుగౌడ్ కు జయంతి వేడుకలకు హాజరు కావలని మండల గౌడ సంఘం నాయకులు ఆహ్వానం పలికారు.మండలంలో ని ప్రతి గౌడ నాయకులు, దళిత బహుజనులు విదిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**మేడ్చల్, ఆగస్టు 17. ప్రభాతవార్త :** అధికారులకు డబ్బులు ఇవ్వాలని ఇటుకబట్టీల వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు దారుడి నునావత్ ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండాలో వ్యవసాయంతో పాటు కిషన్‌తో పాటు మరికొంతమంది వ్యవసాయం చేసుకుంటూ ఇటుకబట్టీల వ్యాపారం నడుపుకుంటున్నారు. కాగా ప్రతినెల ప్రభుత్వ అధికారులకు మామూళ్ల ఇవ్వవలసి ఉంటుందని చెప్పి అదే తండాకు చెందిన ధన్‌రాజ్ అనే వ్యక్తి విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడినని చెప్పి మా ఇటుకబట్టీల వ్యావారుల వద్ద ఈ సంవత్సరం ఫిబ్రవరి 24న రూ. 2 లక్షలు తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తిరిగి గత జూలై 31న మా వద్దకు వచ్చి మమ్మల్ని బెదిరించి కేసులు పెట్టిస్తానని చెప్పి బెదిరించి రూ 3 లక్షలు డిమాండ్ చేయగా బయపడి రూ 2.90 లక్షలు నగదు, రూ 10 వేలు ఫోన్‌పే ద్వారా ఇచ్చారు.ప్రభుత్వ అధికారులకు డబ్బులు ఇవ్వాలని చీటింగ్ చేసి, మమ్మలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకెళ్లిన ధన్‌రాజ్‌పై చర్యలు తీసుకోవాలని కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## గృహాలకు, వ్యవసాయానికి వేరువేరుగా కరెంటు ఇవ్వండి

### - విద్యుత్ శాఖ డీఈని కోరిన కాంగ్రెస్ నేత కట్ట వెంకటేష్‌గౌడ్

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :** విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ డీఈని కోరిన కాంగ్రెస్ నేత కట్ట వెంకటేష్గౌడ్ కోరారు. ఫరూఖ్‌నగర్ మండలం కిషన్ నగర్ గ్రామ పరిధిలోని బాపనిగుట్ట తండాకు సంబంధించి వ్యవసాయ విద్యుత్ సరఫరా అవుతుందని బ్రేక్‌డౌన్ సమయంలో విద్యుత్ అంతరాయం జరుగుతుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. సింగిల్ ఫేస్ 24 గంటల కరెంటు సౌకర్యం కల్పించి గృహాలకు వ్యవసాయానికి వేరువేరుగా విద్యుత్‌ను అందించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. దీనిపై సానుకూల స్పందన వచ్చిందని సమస్య పరిష్కారం అవుతుందని కట్ట వెంకటేష్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ కోదండరాంకు కాంగ్రెస్ నేతల సన్మానం

**ఘట్‌కేసర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాంను ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సన్మానించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన కోదండరాంను శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారం లక్ష్మారెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్

**మేడ్చల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** డొనేషన్ల మేరుతో కోట్లల్లో డబ్బులు వసూలు చేసి విద్యార్థులను మోసం చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల యజమాన్యాలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశాడు. మేడ్చల్‌లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ల పేరుతో రూ 14 లక్షల నుండి 20 లక్షల వరకు ఒక్కొక్క విద్యార్థి వద్ద ఇంజనీరింగ్ కళాశాలలు వసూలు చేస్తున్నాయని ఆరోపించాడు. ఎలాంటి రసీదు లేకుండ డబ్బులు వసూలు చేసిన కళాశాల యాజమాన్యాలు బి కేటగిరి సీట్ల నోటిఫికేషన్ రాకముందే విద్యార్థుల వద్ద అక్రమ పద్ధతిలో డొనేషన్లు వసూలు చేసి సీట్లు ఇస్తామని హామి ఇచ్చారని తెలిపాడు. కాని మూడవ కౌన్సిలింగ్ చివరి రోజు వరకు విద్యార్థులకు సీట్లు ఎలాట్ చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాలను నిలదీయడంతో చేసేదేమి లేక సీట్లు ఇవ్వలేమని చేతులెత్తేశారని పేర్కొన్నాడు. పైగా ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దని బెదిరుస్తున్నారని ఆరోపించాడు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెవైఎం అధ్యక్షుడు శరత్



కాంగ్రెస్‌లో చేరుతున్న బిజెవైఎం అధ్యక్షుడు శరత్

**చౌడపూర్ ఆగస్టు17,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై చౌడపూర్ మండల బిజెవైఎం అధ్యక్షుడు శరత్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నచ్చి ప్రజలకు సూపరిపాలన అందిస్తుందన్న నమ్మకంతో పార్టీలో చేరుతున్నానని శరత్ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,యువ నాయకులు సలీం ,గోపాల్ ,రాము,వినయ్ ,భరత్, సంపత్,బాలరాజు,మహేష్,రమేష్,చిన్నయ్య, యాదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**బొంరాస్‌పేట్,ఆగస్టు17,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామచౌరస్తాలో ఆగస్టు 18వ తేది బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న పుట్టినరోజు సందర్భంగా అయన 375వ జయంతి వేడుకలను ఆదివారం ఉదయం 9గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల గౌడసంఘం నాయకులు తెలిపారు.ఈ కార్య క్రమానికి బహుజన,బడుగుబలహీన వర్గాల నాయకులు,ప్రజలు హ జరై విజయవంతం చేయాలని వారు కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న తన గెరిల్లసైన్యంతో తురుష్క సైనికులు,శత్రువులపై దాడిచేసి రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నడని అన్నారు. గౌడసంఘం నాయకులు పాల్గోన్నారు.

### షాబాద్ మండల కేంద్రంలో..

**షాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందామని గౌడ సంఘం మండల అధ్యక్షులు బాలపురం వెంకటేష్‌గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నేడు షాబాద్‌లో గౌడ సంఘం బిల్డింగ్ వద్ద ఉదయం 9గంటలకు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవం నిర్వహించుకుందామన్నారు. బహుజన నాయకులు, గౌడ బంధువులు ప్రతి ఒక్కరు ఈకార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

## నీవు నాకు రక్ష...నేను నీకు రక్ష



రక్షబంధన్ వేడుకలో పాల్గోన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు.ల

**బొంరాస్‌పేట్,ఆగస్టు17,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు నీవు నాకు రక్ష -నేను నీకు రక్ష అంటూ ఒక్కరికి ఒక్కరు రాఖీలు కడుతూ రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ళలో ఎచ్ఎం వెంకట్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల అధ్వర్యంలో 100మంది విద్యార్థులకు రాఖీల అందించి రక్షబంధన్ వేడుకలను నిర్వహించారు.మండల కేంద్రంలోని రైయిన్ బో పాఠశాలలో కరస్పాడెంట్ రాఘవేందర్‌యాదవ్ అధ్వర్యంలో రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలకంఠం,సురేష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నవీన్‌కుమార్, వెంకటయ్య కృష్ణయ్య పాల్గోన్నారు.

## ఏడెడ్ ఉద్యోగుల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా



కోదండరామ్‌తో మాట్లాడుతున్న ఏడెడ్ ఉద్యోగులు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 17,(ప్రభాతవార్త):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న ఏడెడ్ ఉద్యోగలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ కోదండరామ్ హామీ ఇచ్చినట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజి శ్రీనివాస్ మిడియాకు తెలిపారు. ఏడెడ్ ఉద్యో గులు సుమన జూనియక్ లెక్చరర్ మరియు లైబ్రెరియన్ ప్రభుత్వ జూనియర్ కళశా లలో పని చేస్తున్న ఏడెడ్ ఉద్యోగుల సమస్యల గురించి ఎమ్మెల్సీ కోదండరామ్‌కు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజి శ్రీనివాస్ శనివారం వివరిం చారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లి పరిష్కారిస్తామని తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడెడ్ ఉద్యోగులు సుమన, జూనియర్ లెక్చరర్‌లు, తదిరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ కలిసిన టిఎస్ఎస్ఓ అధ్యక్షుడు



**తలకొండపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను మర్యా దపూర్వ కంగా కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ టిఎస్ ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ.

## విద్యుత్ కొరత ఉండొద్దు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాలకు సముచితంగా నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుందని, అయితే అక్కడక్కడ చిన్న చిన్న సాంకేతిక లోపాలను సరిచేసి నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు నిత్యం అందించాలని, ఎక్కడా విద్యుత్ కొరత సమస్య ఉండకూదని షాద్‌ణగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం స్తానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సిబ్బంది సమీక్షా సమావేశానికి డీఈ యాదయ్య, ఈడీ రవీందర్, ఏడీ రవీందర్, మాధవరావు ఏఈలు వినోద్‌కుమార్, రాకేష్‌గౌడ్, ఈశ్వరయ్య, రవికుమార్ సాయికుమార్ నరేందర్ తదితరులతో పాటు నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలకు సంబంధించిన విద్యుత్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... విద్యుత్ పీక్ డిమాండ్ పెరుగుతున్న నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. సాంకేతిక లోపాలను సవరించుకుంటూ ముందుకు వెళితే మరింత వెసులుబాటు ఉంటుందని అన్నారు.

## తలకొండపల్లి మండలంలో అధికారులు బదిలీ

**తలకొండపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన సిహెచ్ రాజు శనివారం నాగర్‌కర్నూల్ మండలానికి బదిలీ కావడం జరిగింది. అదేవిధంగా మం డల పరిధిలోని పడకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కూ డా పరిగి మండలానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయ డం జరిగింది.

### ఆగస్టు బొనాంజాను విడుదల చేసిన జితేంద్ర ఈవీ

ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలో ప్రముఖ ఆష్కర్త అయిన జితేంద్రఈవీ ఆగస్ట్ బొనాంజాను ప్రకటించించినందుకు థ్రిల్‌గా ఉంది.1 ఆగస్టు నుంచి 31వ తేదీ వరకు జరిగే నెలరోజుల వేడుక ఎలక్ట్రిక్ వామన యాజమాన్యం ఆనందాన్ని గతంలో కంటే మరింత అందుబాటులో ఉండేలా రూపొందించింది.

### స్ట్రింగ్ మోటార్స్ ఆసక్తికర ఫలితాలు

వెబ్ 3.0సేవల సంస్థ స్ట్రింగ్ మోటార్స్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది.రూ.50.02 కోట్ల ఆదాయంపై5.38 కోట్ల నికరలాభానిన సంస్థ అర్జించింది.

